# అడుగడుగునా నీరాజనం..

## మెచ్చా గెలుపు కై కదిలిన బాణోతు పద్మావతి

- జమ్మిగూడెం గ్రామంలో గడప గడపకు విస్తృతంగా ప్రచారం
- విజయోత్సాహ ర్యాలీ తలపించేలా కదిలిన యువకులు, మహిళలు..
- బీఆర్ఎస్ శ్రేణులు ఉత్సాహంగా తీన్మార్‌కి డప్పులకు స్టెప్పులు



**అశ్వరావుపేట, నవంబర్ 27(కెరటం ప్రతినిధి)**

అశ్వరావుపేట నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మెచ్చా నాగేశ్వరావు గెలుపును కాంక్షిస్తూ.. బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు బాణోతు పద్మావతి కదిలారు. అశ్వరావుపేట మండలం జమ్మిగూడెం గ్రామంలో అశ్వరావుపేట నియోజక వర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మెచ్చా నాగేశ్వ రావు గెలుపు కోసం బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు బాణోతు పద్మావతి సోమవారం సాయంత్రం గడపగడపకు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు తెలియజేస్తూ గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి కారు గుర్తుపై ఓటు వేసి అభివృద్ధి చేసే ప్రభుత్వానికి మరొక అవకాశం ఇద్దామని తెలియజేశారు. కాగా ఈ ప్రచారం విజయోత్సాహ ర్యాలీ తలపించేలా కొనసాగింది. బీఆర్ఎస్ శ్రేణులు ఉత్సాహంగా తీన్మార్‌కి డప్పులకు స్టెప్పులు వేస్తూ.. ఏ గడపకు వెళ్లినా బానోత్ పద్మావతికి అపూర్వ స్పందన లభించింది. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు బాణోతు పద్మావతి మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో తెలంగాణ ప్రజలకు సీఎం కేసీఆర్ ఇచ్చిన భరోసా అని అన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష అన్నారు. దేశంలో ఇంటింటికి మంచినీళ్లు, ఉచిత విద్యుత్, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, రైతుబంధు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్ర మాత్రమే అన్నారు.. ఎన్నికల మ్యానిఫెస్టోతో ప్రతిపక్షాల దిమ్మ తిరిగిపోయింది అన్నారు. దేశం మెచ్చిన పథకాలను సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టి నెంబర్ వన్ స్థానంలో తెలంగాణను నిలబెట్టినట్లు ఆయన తెలిపారు. బిఆర్ఎస్ తోనే ప్రజల సంక్షేమ అని అన్నారు. ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం బిఆర్ఎస్ పార్టీ ఎంతో గాను కృషి చేస్తున్నదని అన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపారన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పథకాలను అమలు చేస్తూ ప్రతి కుటుంబానికి అండగా ఉంటున్నారని పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలతో పేదల జీవితాలలో వెలుగులు నిండయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.





## కాంగ్రెస్ నేత పోట్ల సంపూర్ణ మద్దతు

**కొత్తగూడెం, నవంబర్ 27(కెరటం ప్రతినిధి)**

కాంగ్రెస్, ఇతర మిత్రపక్షాలు బలపరిచిన సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు పిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి ప్రశాంతత, ఆస్తుల రక్షణ కొరకు సాంబశివరావు గెలుపు అవసరమని కోరారు. సోమవారం కొత్తగూడెంలోని పోట్ల క్యాంపు కార్యాలయంలో సిపిఐ జాతీయ కార్యదర్శి డా.కె. నారాయణ, కొత్తగూడెం అభ్యర్థి కూనంనేని సాంబశిరావు సిపిఐ జాతీయ సమితి సభ్యులు ముప్పాళ్ల నాగేశ్వరరావు తదితరులతో పోట్ల సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూనంనేని విజయం కోసం ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలన్నారు. ప్రస్తుత శాసన సభ్యుడు వనమా వెంకటేశ్వరరావు కుటుంబ ఆరాచకాలను చూసి నియోజకవర్గ ప్రజలు మరో సారి ఆ కుటుంబానికి అవకాశం ఇవ్వకూడదని కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు, అవినీతి కారణంగా తెలంగాణాలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కారు గుర్తుకు ఓటేస్తే బిజేపికి వేసినట్లే అని ఆయన తెలిపారు. ఏపార్టీ తరుపున పోటీ చేస్తున్నారో చెప్పుకోలేని స్థితిలో సింహం గుర్తు అభ్యర్థి ఉన్నాడని, సింహం ఎన్నికల గుర్తు ఏ పార్టీదో కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు తెలుసుకోవాలని ఆయన కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోనికి రావాలంటే కొత్తగూడెంలో సిపిఐ అభ్యర్థి కూనంనేనిని గెలిపించాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోనికి వస్తే ప్రతీ మహిళా ఖాతాలో నెలకు రూ.2600 జమ చేస్తారని, రూ.2 లక్షల రుణ మాఫీ అవుతుందని, రైతుబందు ప్రతీ ఎకరాకు రూ.15000 వస్తాయని, ప్రజలు కాంగ్రెస్ బలపరి చిన కూనంనేనికి ఓటు వేయాలన్నారు.



## అపోలో క్యాన్సర్ సెంటర్స్, క్యూర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# ఘనంగా పురుషుల దినోత్సవం



**హైదరాబాద్, నవంబర్ 27(కెరటం ప్రతినిధి)**

అపోలో క్యాన్సర్ సెంటర్స్, క్యూర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ పురుషుల దినోత్సవాన్ని హెచ్ఐసీసీ నోవాటెల్‌లో ఘనంగా నిర్వహించారు. 'అనంత్' అనే ప్రత్యేకమైన థీమ్ తో ఈ ఈవెంట్ జరిగింది. అనంత్ 'ఇవన్నీ నిర్వహించినందుకు ధన్యవాదాలు' అంది. ఫ్యామిలీ పట్ల పురుషులకు ఉండే భక్తి, సమాజానికి వారు చేస్తున్న అపారమైన కృషిని ఈ వేడుకలలో జ్ఞాపకం చేసుకున్నారు. పురుషుల అంకితభావం, సపోర్ట్, వారి చుట్టూ ఉన్న ప్రపంచానికి వారు తీసుకువచ్చే సానుకూల ప్రభావాన్ని గుర్తించే రోజు ఇది. శాంత బయోటెక్ వ్యవస్థాపకుడు కేఐ వరప్రసాద్ రెడ్డితో సహా సమాజాన్ని గణనీయంగా ప్రభావితం చేసిన కొందరు దిగ్గజ వ్యక్తులను సత్కరించారు. వీరిలో భారత సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఆర్ సుభాష్ రెడ్డి, డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ కో చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ప్రసాద్ జీవీ రెడ్డి, ఏఐజీ హాస్పిటల్స్ చైర్మన్ (హైదరాబాద్) డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి, మాజీ పోలీసు కమిషనర్ (హైదరాబాద్) సీవీ ఆనంద్, ప్రగతి ప్రింటర్స్ సీఈవో నరేంద్ర పరుచూరి, ఆదిత్య కన్‌స్ట్రక్షన్స్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ వీ కోట రెడ్డి, డార్విన్ బాక్స్ సహ వ్యవస్థాపకుడు రోహిత్ చెన్నమనేని తదితరులను ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ సంగీతారెడ్డి సత్కరించారు.

ఈ సందర్భంగా అపోలో క్యాన్సర్ సెంటర్స్ డైరెక్టర్ డాక్టర్ పీ విజయ్ ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ సమాజంపై పురుషులు చూపే ప్రభావంపై దృష్టి సారించడం మా ప్రయత్నం అన్నారు. ఒక తండ్రిగా, కొడుకుగా, బ్రదర్ గా, ఫ్రెండ్ గా పురుషుడి రోల్ ఎనలేనిదన్నారు. పురుషుల విజయాలను ఈ సందర్భంగా అభినందిస్తున్నామని తెలిపారు. కొన్ని సంవత్సరాలుగా మహిళా దినోత్సవం, బాలల దినోత్సవం తదితర రోజులను జరుపుకుంటున్నామని తెలిపారు. వారందరిని గౌరవిస్తున్నామని, అందుకు వారు పూర్తిగా అర్హులని పేర్కొన్నారు. ఒక్కోసారి మిమ్మల్ని పట్టించుకునే పురుషుల గురించి ఆలోచించడం చాలా ముఖ్యమన్నారు. ప్రేమ, సంరక్షణ, కరుణకు స్త్రీ ప్రతీక అన్నారు. కానీ ఒక్క విషయం ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. పురుషులు కూడా ప్రేమకు అర్హులు అన్నారు. కుటుంబం కోసం సొంత అవసరాలను త్యాగం చేస్తారన్నారు. తమ భావోద్వేగాలను నియంత్రించుకుంటారని పేర్కొన్నారు. ఎప్పుడూ కుటుంబం సంతోషంగా ఉండేలన్న తపనతో ఉంటారని తెలిపారు. పురుషులు బహిరంగంగా ఏడవకపోవచ్చు, కానీ ఒంటరిగా గదిలో కూర్చుని ఏడవవచ్చున్నారు. ఈ విషయంపై అభినందించాలన్నారు. నేను ఎప్పుడూ ఒకరు ఎక్కువ, ఒకరు తక్కువ అని చెప్పనన్నారు. దేవుడు రెండు ఆత్మలను సృష్టించాడని తెలిపారు. మనం ఆ సమతుల్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఇద్దరికీ వేర్వేరు రంగాలలో బలాలు ఉన్నాయన్నారు. ఇద్దరూ కలిసి పనిచేయడం, ఒకరిని ఒకరు అర్థం చేసుకోవడం చాలా ముఖ్యమన్నారు. నా బిడ్డ క్యూర్ ఫౌండేషన్ 2003లో పుట్టిందన్నారు. ఈ ఇరవై ఏళ్లలో ఇది సంతోషకరమైన ప్రయాణమన్నారు. అపోలో హాస్పిటల్స్ మేనేజ్‌మెంట్ సపోర్ట్ తో క్యూర్ ఫౌండేషన్ కింద పేద రోగులను పూర్తి ఉచితంగా చూసుకుంటున్నామని తెలిపారు. ముఖ్యంగా పిల్లల క్యాన్సర్ రోగులను ఆదరిస్తున్నామని పేర్కొన్నారు. ఈ ప్రయత్నంలో నాకు చాలా మంది సపోర్ట్ చేస్తున్నారని చెప్పారు. గోల్ఫర్ కమ్యూనిటీ దీనికి అధికంగా సపోర్ట్ చేస్తుందన్నారు. సెలబ్రిటీలు, మోడల్‌లు, ఏస్ గోల్ఫ్ క్రీడాకారులు, బాల్య క్యాన్సర్‌లు నయం చేయగలవని, పిల్లలు ఇతర వ్యక్తుల మాదిరిగానే సాధారణ జీవితాన్ని గడపగలరని ప్రచారం చేసే గొప్ప కారణం కోసం ర్యాంప్‌పై క్యాన్సర్‌తో ఉన్న వారితో నడిచారు. టాలీవుడ్ బ్యూటీస్ వైష్ణవి చైతన్య, మధు షాలిని ర్యాంప్ పైకి వచ్చారు. డిజైనర్ నీతా లుల్లా కూడా ఉన్నారు. స్టాండ్ అప్ కమెడియన్ రోహిత్ స్వైన్ ప్రేక్షకులను ఉర్రూతలూగించారు. ఈ సందర్భంగా క్యాన్సర్ క్రూసేడర్స్ గోల్ఫ్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేశారు.